RNI-TELTEL/2017/72695

28 డిసెంబర్ 2022

# శుభ తెలంగాణ

బుధవారం | మేడ్చల్

సంపుటి : 5, సంచిక :298

ఎడిటర్: ఎన్ సీ శేఖర్

వెల: 4 రూ/.

Website: www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.

## సర్పంచ్‌లకు తెలియకుండా నిధులు తీసింద్రు

### కేంద్రమంత్రికి బండి సంజయ్ లేఖ



హైదరాబాద్ : గ్రామ పంచాయతీ నిధులపై కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్ కు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ లేఖ రాశారు. పంచా యతీ నిధులను కేసీఆర్ ప్రభుత్వం దుర్వినియోగం చేసిందని.. దీనిపై విచార ణ చేపట్టాలని కోరారు. 15వ ఆర్థిక సంఘం నిధులను అభివృద్ధి కార్యక్రమాలకు వినియోగించే అధికారం సర్పంచులకు మాత్రమే ఉంటుందన్నారు. కానీ తెలంగాణ ప్రభుత్వం సర్పంచులకు తెలియకుండా డిజిటల్ కీతో విత్ డ్రా చేసిందని ఆరోపించారు.

వివరాలు 2లో..

## సీబీఐకి అప్పగిస్తే సంబరమెందుకు?

### సంచలనం సృష్టించిన ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారం

### కేసు దర్యాప్తును సీబీఐకి అప్పగించిన హైకోర్టు

### కిషన్ రెడ్డి సంబరాలు చేసుకుంటున్నారన్న కేటీఆర్

### దర్యాప్తు బాధ్యతలు జేబు సంస్థకు చిక్కాయన్న ఆనందమా? అంటూ వ్యాఖ్యలు



హైదరాబాద్(శుభ తెలంగాణ): సంచలనం సృష్టించిన ఎమ్మెల్యేల కొనుగోలు కేసు దర్యాప్తు బాధ్యత లను హైకోర్టు సీబీఐకి అప్పగించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యం లో తెలంగాణ మంత్రి కేటీఆర్ స్పందించా రు. ఈ కేసు విచారణ వారి జేబు సంస్థ సీబీఐకి చిక్కిందన్న ఆనందంతో కిషన్ రెడ్డి సంబరాలు చేసుకుంటున్నారా? అని ప్రశ్నించారు. ఒకప్పుడు సీబీఐ అంటే కాం గ్రెస్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ అనేవారని, ఇప్పుడు సెంట్రల్ బీజేపీ ఇన్వెస్టిగేషన్ గా మారిందని ఎద్దేవా చేశారు. ఒకప్పుడు కేసును సీబీ ఐకి అప్పగిస్తే నిందితులు హడలిపోయేవారని, కానీ ఇప్పుడు సీబీఐ కి కేసు అప్పగిస్తే సంబరాలు చేసుకునే పరిస్థితి ఏర్పడిందని, బీజేపీ హయాంలో సీబీఐ పరిస్థితి ఎలా తయారైందో దీన్నిబట్టే తెలుస్తోం దని కేటీఆర్ విమర్శించారు. ఎమ్మెల్యేల కొనుగోలు కేసులో నింది తులైన స్వామీజీలతో తమకు సంబంధం లేదన్నవారు, ఈ కేసును సీబీఐకి అప్పగిస్తే ఎందుకు సంబరాలు చేసుకుంటున్నారని కేటీఆర్ నిలదీశారు. ఇప్పటిదాకా కలుగులో దాగిన ఎలుకలు నిదానంగా బ యటికి వస్తున్నాయని వ్యాఖ్యానించారు. ఎమ్మెల్యేల కొనుగోలు కేసులో ముగ్గురు నిం దితులకు లై డిటెక్టర్, నార్కో అనాలిసిస్ పరీ క్షలు చేస్తే బీజేపీతో లింకులు బయటపడతాయని, దీనికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సిద్ధమా? అని కేటీఆర్ సవాల్ విసిరారు.

## ఫామ్ హౌస్ ఫైల్స్ అట్టర్ ఫ్లాప్



హైదరాబాద్(శుభ తెలంగాణ): సీఎం కేసీఆర్ ఫాంహౌస్ పేరుతో తీసిన సినిమా అట్టర్ ఫ్లాపైందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. అబద్ధాలు, గారడీ చేయడం కేసీఆర్‌కు వెన్నతో పెట్టిన విద్య అని విమర్శించారు. ఫాంహౌస్ కేసులో కోర్టు తీర్పు కేసీఆర్?కు చెంపపెట్టులాంటిదన్న కిషన్ రెడ్డి.. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఫోన్ల డేటాను ఎందుకు బయటపెట్టలేదని ప్రశ్నించారు.

-మిగతా 2లో

## మూలాలను మరవొద్దు

### బాల్యంలోనే పిల్లలకు విలువలు నేర్పాలి

### రాజ్యాంగం కల్పించిన హక్కులను తెలుసుకోవాలి

### కేశవ్ మెమోరియల్‌లో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము



హైదరాబాద్(శుభ తెలంగాణ): ఎంత ఎదిగినా మన మూలాలు, సంస్కృతిని మర వొద్దని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము విద్యార్థులకు సూచిం చారు. మంగళవారం హైదరా బాద్‌లోని నారాయణగూడ కేశవ్ మెమోరి యల్ విద్యాసం స్థలను రాష్ట్రపతి సందర్శించా రు. విద్యార్థులు, అధ్యాపకుల తో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్నారు. విద్యార్థులు అడిగి న పలు ప్రశ్నలకు జవాబులి చ్చారు. ఎక్కడి నుంచి వచ్చా మనే విషయాన్ని మరవొద్దని, గ్రామం, ఏజెన్సీ నుంచి వచ్చా మనే ఆత్మనూన్యతనూ రానీ యొద్దని, సొంత సంస్కృతిని చూసి గర్వపడాలని

-మిగతా 2లో

## పొలం దున్ని, నాటేసిన మంత్రి ఎర్రబెల్లి..



హైదరాబాద్(శుభ తెలంగాణ): రైతు బిడ్డ పొలాన్ని చూస్తే మురుస్తాడు.. వ్యవసాయం చూస్తే ఉరకలేస్తాడు.. తోటోళ్లు పొలం పనులు చేస్తుంటే తను ఆగలేడు. ఎర్రబెల్లి దయాకర్ రావు రాష్ట్రానికి మంత్రి అయినా.. రైతుకు బిడ్డే. కాబట్టి

-మిగతా 2లో

## నేడు రామప్పకు రాష్ట్రపతి



హైదరాబాద్(శుభ తెలంగాణ): రాష్ట్రపతి ద్రౌపది ము ర్ము (బుధవారం) కూడా రాష్ట్రంలో పర్యటించనున్నారు. బుధవారం మధ్యాహ్నం 3.45 గంటలకు హైదరాబాద్ నుంచి ప్రత్యేక హెలికాప్టర్ లో వరంగల్ లోని ప్రఖ్యాత రామప్ప ఆలయ సందర్శనకు ఆమె బయలుదేరుతారు. దర్శనం పూర్తయిన వెంటనే తిరిగి హైదరాబాద్ కు రాష్ట్రపతి పయనమవుతారు. బొల్లారంలోని హెలిప్యాడ్ లో

-మిగతా 2లో

## పసుపు బోర్డు పక్కకు.. కొత్త పదవి అర్వింద్‌కు!

- సుంగధ ద్రవ్యాల బోర్డు సభ్యుడిగా నిజామాబాద్ ఎంపీ
- పార్లమెంట్ బులెటిన్ వెల్లడి
- బాండ్ పేపర్ రాసిచ్చి మరీ నట్టేట ముంచాడని రైతుల మండిపాటు
- అబద్ధాల ఎంపీ అర్వింద్ అంటూ సోషల్‌మీడియాలో విమర్శనాస్త్రాలు



హైదరాబాద్(శుభ తెలంగాణ): నిజామాబాద్, జగిత్యాల జిల్లా రైతులు దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న పసుపు బోర్డు పక్కకుపోయింది. కానీ, ఆ పేరు చెప్పి గెలిచిన నిజామాబాద్ ఎంపీ అర్వింద్‌ను కొత్త పదవి వరించింది. సుగంధ

-మిగతా 2లో

## నేటి నుంచి రైతుబంధు




- తొలిరోజు ఎకరంలోపు రైతుల ఖాతాల్లో నగదు జమ
- రాష్ట్రంలో 70.54 లక్షల మందికి పెట్టుబడి సాయం
- ఈ యాసంగి సీజన్‌లో 7,676.61 కోట్లు పంపిణీ
- 65 వేల కోట్లు దాటనున్న రైతుబంధు సాయం

హైదరాబాద్(శుభ తెలంగాణ): పదో విడత రైతుబంధు సంబురం మొదలైంది. యాసంగి సీజన్‌కు సంబంధించిన రైతుబంధు నిధులను బుధవారం ఉదయం నుంచే రైతుల ఖాతాల్లో రాష్ట్ర ప్రభుత్వం జమ చేయనున్నది. తొలిరోజు ఎకరంలోపు రైతులకు అందజేయనున్నారు. ఇందుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి తెలిపారు. అర్హులైన

-మిగతా 2లో

## 20 ఏండ్ల భూసమస్య పరిష్కారం

- మంత్రి హరీశ్‌రావు చొరవతో తీరిన బిడకన్నె రైతుల కష్టాలు
- 146 మందికి పట్టాదార్ పాసుపుస్తకాలు అందజేత
- కల నెరవేరిందని సంబురపడ్డ రైతులు
- 156 కోట్లతో అభివృద్ధి పనులు ప్రారంభించిన మంత్రి హరీశ్‌రావు
- జహీరాబాద్‌లోని కేసీఆర్ ఎన్‌క్లేవ్‌లో లబ్ధిదారుల గృహప్రవేశం



హైదరాబాద్(శుభ తెలంగాణ): 20 ఏండ్ల భూసమస్యకు పరిష్కారం లభించింది. 146 మంది రైతుల కల బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సాకారం కావడంతో సంబురాలు జరుపుకొంటున్నారు. సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలం బిడకన్నె గ్రామంలోని సర్వే నంబర్లు 42, 89, 56, 101, 106లో సాగు చేసుకుంటున్న 146 మంది రైతులు 216.20 ఎకరాల భూమిపై హక్కుల కోసం 20 ఏండ్లకుపైగా పోరాటం చేస్తున్నారు. సాగులో ఉన్నవి అటవీ భూములుగా ఆ శాఖ పేర్కొంటూ పట్టాదారు పాసుపుస్తకాల జారీపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ వస్తున్నది. మరోవైపు అవి అసైన్డ్ భూములు కావడంతో పట్టాదారు పాసుపుస్తకాలు జారీ చేయడంలో రెవెన్యూ శాఖ కూడా సమస్యలు ఎదుర్కొన్నది. తమ భూ సమస్యను పరిష్కరించి పట్టాలు ఇప్పించాలని రైతులు అప్పట్లో టీడీపీ, కాంగ్రెస్ ప్రభుత్వాలను వేడుకున్నా ఫలితం లేకుండా పోయింది. స్వరాష్ట్రంలో

-మిగతా 2లో

## ఆర్టీసీలో బుకింగ్‌లపై 10% రాయితీ




హైదరాబాద్(శుభ తెలంగాణ): సంక్రాంతికి సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికులకు టీఎస్‌ఆర్టీసీ శుభవార్త చెప్పింది. రానుపోను ఒకేసారి టికెట్లు బుక్ చేసుకొంటే తిరుగు ప్రయాణంపై 10 శాతం రాయితీ కల్పిస్తున్నట్లు ప్రకటించింది. డీలక్స్, సూపర్ లగ్జరీ, రాజధాని, గరుడ ప్లస్ బస్సుల్లో అడ్వాన్స్

-మిగతా 2లో

## కొత్త వేరియంట్‌తో ముప్పులేదు

- బీఎఫ్-7ను ఎదుర్కొంటాం
- 28 వేల ఆక్సిజన్ బెడ్లు, సదుపాయాలు కూడా రెడీ
- డీఎంఈ డాక్టర్ కే రమేశ్‌రెడ్డి



హైదరాబాద్(శుభ తెలంగాణ): కరోనా కొత్త వేరియంట్ ఒమిక్రాన్ బీఎఫ్-7తో మనకు ముప్పు లేదని, దానిని ఎదుర్కొనే సత్తా మనకు ఉన్నదని, ప్రజలు భయాందోళనకు గురికావద్దని తెలంగాణ వైద్య విద్యాశాఖ డైరెక్టర్ (డీఎంఈ) డాక్టర్ కే రమేశ్‌రెడ్డి చెప్పారు. తప్పనిసరిగా మాస్క్‌ను ధరించాలని, ఒకేచోట గుంపులుగా

-మిగతా 2లో

## ఏడాదిలోనే 5 రెట్లు పెరిగిన బీఆర్ఎస్ ఆదాయం..

### తాజా ఆస్తుల విలువ రూ. 480 కోట్లకు జంప్

హైదరాబాద్(శుభ తెలంగాణ): చందాల రూపంలో వివిధ రాజకీయ పార్టీలకు ఆదాయం వస్తుంది. ఆయా రా ష్ట్రాల్లో అధికారంలో ఉన్న పార్టీలకు ఇబ్బడి ముబ్బడిగా చందాలు రావడం సహజం. పలు రూపాల్లో వచ్చే ఆదాయాల లెక్కలను పార్టీలు.. కేంద్ర

-మిగతా 2లో

శుభ తెలంగాణ RNI-TELTEL/2017/72695
ఉన్నది ఉన్నట్టుగా రాసే తెలుగు దినపత్రిక
బుధవారం | మేడ్చల్
28 డిసెంబర్ 2022
www.subhatelangana.in


# సుబ్రహ్మణ్యస్వామి కలశ పూజ మహోత్సవం





**కోదాడ, :** సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలోని హుజూర్ నగర్ రోడ్ లో గల శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి మహా కావడి కలశ పూజ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. కోదాడ పట్టణంలోని రామాలయం నుండి 108 కలశాలతో మహా కావడ మహోత్సవ ఊరోగింపుతో అయ్యప్ప స్వామి దేవాలయం వరకు నిర్వహించబడింది. సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి కలశాలతో ప్రత్యేకమైన అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కోదాడ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ పాల్గొని రంగా థియేటర్ చౌరస్తా నుండి మహా కావడి కలశాలను మోస్తూ ఊరేగింపులో పాల్గొన్నారు. అభిషేకాలు, పూజ అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈరోజు అన్నదాత వంగవీటి నరసింహారావు జ్ఞాపకార్థం ధర్మపత్ని పుష్పవతి, కుమారుడు గణేష్ కోడలు జ్యోతి, మనవడు స్వామి రుద్రనాథ్ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సుమారు 1500 మంది అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రేపాల ప్రసాదరావు, చల్లా రామ్మూర్తి ,దంతాల నాగయ్య, బెతోలు గురుస్వామి, బొలిశెట్టి కృష్ణయ్య, సుబ్బిశెట్టి గురుస్వామి, కొక్కు లక్ష్మీనారాయణ,సత్యం గురుస్వామి, శ్రీను గురు స్వామి, ఓరుగంటి శ్రీను స్వామి, రామనాథ స్వామి, ప్రసాద్ స్వామి, అయ్యప్ప స్వాములు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పసుపు బోర్డు పక్కకు.. కొత్త పదవి అర్వింద్‌కు!

-మొదటి పేజి తరువాయి

ద్రవ్యాల బోర్డు సభ్యుడిగా ఎంపీ ధర్మపురి అర్వింద్‌తోపాటు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన బాలశౌరి ఎన్నికైనట్టు మంగళవారం పార్లమెంట్ బులెటిన్ విడుదలైంది. పసుపు బోర్డును అర్వింద్ ఇక శాశ్వతంగా పక్కకు పెట్టేసినట్టు పార్లమెంట్ వేదికగా నిరూపితమైంది. ఈ విషయం తెలుసుకొన్న ఆ ప్రాంత రైతులు అగ్గిమీద గుగ్గిలం అవుతున్నారు. స్పైసెస్ బోర్డు కార్యాలయంతో పసుపు పంటకు పైసా లాభం లేదని, కానీ ఎంపీ అర్వింద్ అదే పదివేలు అంటూ కొత్త పదవులు తెచ్చుకొంటున్నారని మండిపడుతున్నారు. సుగంధ ద్రవ్యాల బోర్డు సభ్యుడిగా ఇక పసుపు రైతులతోపాటు మిర్చి రైతుల సంక్షేమానికి కృషి చేస్తానని అర్వింద్ కొత్త పల్లవి ఎత్తుకోవడం హాస్యాస్పదంగా ఉందని రైతులు విమర్శిస్తున్నారు.

**రైతులకు అర్వింద్ దగా**

తనను ఎంపీగా గెలిపిస్తే జిల్లాకు పసుపుబోర్డు తెస్తానని, లేదంటే తన పదవికి రాజీనామా చేసి రైతులతో కలిసి పోరాటం చేస్తానని ఎన్నికల సమయంలో అర్వింద్ పసుపు రైతులను నమ్మబలికాడు. ఒకడుగు ముందుకేసి వంద రూపాయల బాండ్ పేపర్‌కూడా రాసి ఇచ్చాడు. ఇదంతా నిజమేననుకొని నమ్మిన అన్నదాతలు ఓట్లు వేయడంతో 2019లో నిజామాబాద్ ఎంపీగా గెలుపొందాడు. ఆ తర్వాత పసుపు బోర్డు ఊసే ఎత్తలేదు. రైతులు పదేపదే నిలదీయడంతో 2020లో స్పైసెస్ బోర్డు ఎక్స్‌టెన్షన్ కార్యాలయాన్ని తీసుకొచ్చి పసుపు బోర్డుకంటే ఇదే బెటర్ అంటూ ఊదరగొట్టాడు. పసుపు బోర్డు కంటే ఎక్కువ పని ఈ కార్యాలయంతోనే జరిగిపోతుందని చెప్పాడు. స్పైసెస్ బోర్డులో సభ్యుడిగా ఎన్నికైనట్టు విడుదల చేసిన తాజా ప్రకటనలోనూ అబద్ధాలే వల్లెవేశాడు. నిజామాబాద్, జగిత్యాల పరిధిలోని పసుపు రైతుల కోసం 2022-2025 కాలానికి స్పైసెస్ బోర్డు ద్వారా రూ.30 కోట్లు ఆమోదింపజేసినట్టు పేర్కొన్నాడు. ఇందులో నుంచి ఇప్పటికే రూ.9 కోట్లు విడుదలైనట్టు ప్రకటించాడు. మరి ఆ మొత్తం ఎందుకోసం వెచ్చించారనేది మాత్రం వెల్లడించకపోవడం గమనార్హం.

**2017లోనే స్పైసెస్ బోర్డు కార్యాలయం**

పసుపు బోర్డుకు ప్రత్యామ్నాయంగా తాను స్పైసెస్ బోర్డు ఎక్స్‌టెన్షన్ కార్యాలయం తీసుకొచ్చానని ఎంపీ అర్వింద్ పదేపదే చెప్తున్నాడు. అయితే, ఈ ప్రాంతానికి ఇదేమీ కొత్తకాదు. ప్రస్తుత ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఎంపీ (2014-2019)గా ఉన్న సమయంలో 2017లోనే ఈ కార్యాలయం మంజూరైంది. వాణిజ్య మంత్రిగా ఉన్న నిర్మలా సీతారామన్ ఈ కార్యాలయానికి సంబంధించిన ప్రకటన చేశారు. అయితే, కవిత దీన్ని నిర్మొహమాటంగా తిరస్కరించారు. పసుపుబోర్డుకు ప్రత్యామ్నాయం అక్కర్లేదని తేల్చి చెప్పారు. కవిత గతంలో వద్దన్న ఆఫీస్‌నే అర్వింద్ ఎంపీగా గెలిచిన తర్వాత పట్టుకొచ్చి తన ఘనతగా చెప్పుకొంటున్నాడు. నమ్మి ఓట్లు వేసిన పసుపు రైతులను దగా చేస్తున్నాడు.

**సుగంధ ద్రవ్యాల బోర్డుకు దుర్గంధం**

సుగంధ ద్రవ్యాల బోర్డు సభ్యుడిగా ఎంపికైన అర్వింద్‌పై సోషల్ మీడియాలో సెటైర్లు పేలుతున్నాయి. నోరు తెరిస్తే పచ్చిబూతులు మాట్లాడే అర్వింద్‌ను సభ్యుడిగా ఎంపికచేసి సుగంధ ద్రవ్యాల బోర్డుకు దుర్గంధం అంటించారని నెటిజన్లు విమర్శనాస్త్రాలు సంధించారు. పసుపు బోర్డు పేరుతో గెలిచిన వ్యక్తికి సుగంధ ద్రవ్యాల బోర్డులో ఏం పని? అని ప్రశ్నల వర్షం కురిపించారు. పసుపు రైతులను మోసం చేసిన అర్వింద్ వెంటనే రాజీనామా చేయాలని నిజామాబాద్, జగిత్యాలకు చెందిన నెటిజన్లు డిమాండ్ చేశారు. సుగంధ ద్రవ్యాల బోర్డు ఎక్స్‌టెన్షన్ కార్యాలయం వల్ల పసుపు రైతులకు పైసా లాభమైనా జరిగిందా? అని ప్రశ్నించారు. ట్విట్టర్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్‌తోపాటు వాట్సాప్ మెసేజ్‌ల ద్వారా ఎంపీ అర్వింద్‌ను నెటిజన్లు కడిగిపారేశారు.

# సర్పంచ్‌లకు తెలియకుండా నిధులు తీసిండ్రు

-మొదటి పేజి తరువాయి

పంచాయతీ నిధులను నిబంధనలకు విరుద్ధంగా పాత బకాయిలు చెల్లించేందుకు వినియోగించారని లేఖలో సంజయ్ ఆరోపించారు. ఖాతాల్లో తిరిగి డబ్బు జమయ్యేలా చూడాలని సర్పంచులు తనకు వినతిపత్రం అందించారని పేర్కొన్నారు. గ్రామ పంచాయితీలు, స్థానిక సంస్థలకు కేంద్రం విడుదల చేసిన నిధులను దారి మళ్లించడం కేసీఆర్ సర్కార్?కు అలవాటుగా మారిందని విమర్శించారు. ఇటీవలె ఉపాధి హామీ పథకం నిధులు కూడా దారి మళ్లించి, ఇతర పథకాలకు వినియోగించినట్లు తన దృష్టికి వచ్చినట్లు లేఖలో ప్రస్తావించారు. వీటన్నింటిపై సమగ్ర విచారణ జరపాలని కేంద్రాన్ని ఆయన కోరారు.

# నేటి నుంచి రైతుబంధు

-మొదటి పేజి తరువాయి

చివరి రైతు వరకు రైతుబంధు పంపిణీ చేస్తామని వెల్లడించారు.

ఈ సీజన్‌లో 70.54 లక్షల మంది రైతుల ఖాతాల్లో ఎకరానికి రూ.5 వేల చొప్పున రైతుబంధు సాయం పంపిణీ చేస్తామని పేర్కొన్నారు. ఇందుకోసం రూ.7,676.61 కోట్లు సిద్ధం చేసినట్టు వివరించారు. ఈ సీజన్‌లో 1.53 కోట్ల ఎకరాలకు రైతుబంధు ఇవ్వనున్నట్టు తెలిపారు. గత తొమ్మిది విడతల్లో కలిపి మొత్తం రూ.57,882 కోట్లు రైతుల ఖాతాల్లో రైతుబంధు జమ చేశామని, ప్రస్తుతం పంపిణీ చేయనున్న పదో విడతతో కలిపితే ఈ మొత్తం రూ.65,559.28 కోట్లకు చేరుతుందని చెప్పారు.

**స్పష్టమైన సాగు విధానం లేని కేంద్రం**

ఎనిమిదేండ్లలో ఇంత భారీ మొత్తంలో రైతులకు నేరుగా పెట్టుబడి సాయం పంపిణీ చేసిన ఒకే ఒక రాష్ట్రం తెలంగాణ అని నిరంజన్‌రెడ్డి పేర్కొన్నారు. దేశానికి అన్నం పెట్టే అన్నదాత యాచించే స్థితిలో కాకుండా శాసించే స్థితిలో ఉండాలన్నది ముఖ్యమంత్రి కేసీఆర్ ఆకాంక్ష అని, అందుకే ఎన్ని ఇబ్బందులు ఎదురైనా రైతులకు ఠంచనుగా రైతుబంధు అందజేస్తున్నారని కొనియాడారు. రైతు కేంద్రంగా పాలన సాగిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని, అందుకే దేశ రైతాంగం తెలంగాణ పథకాలను అమలు చేయాలని నినదిస్తున్నదని పేర్కొన్నారు.

రైతుబంధు, రైతుబీమా, ఉచిత విద్యుత్తు, సాగునీరు పొందడం రైతుల హక్కు అని, కానీ కేంద్ర ప్రభుత్వం వీటిని అమలు చేయడం లేదని అన్నారు. అబద్ధపు హామీలతో గద్దెనెకిన ప్రధాని నరేంద్ర మోదీ.. స్పష్టమైన వ్యవసాయ విధానాన్ని రూపొందించ లేకపోయారని విమర్శించారు. ఉపాధిహామీకి వ్యవసాయం అనుసంధానం, 60 ఏండ్లు నిండిన రైతులకు పింఛన్, పంటలకు మద్దతు ధరల విషయంలో స్వామినాథన్ కమిటీ సిఫారసుల అమలు, 2022 నాటికి రైతుల ఆదాయం రెట్టింపు వంటి హామీలను తుంగలో తొక్కి దేశ రైతాంగాన్ని దారుణంగా మోసంచేశారని మండిపడ్డారు.

# ఏడాదిలోనే 5 రెట్లు పెరిగిన బీఆర్ఎస్ ఆదాయం..

-మొదటి పేజి తరువాయి

ఎన్నికల సంఘా నికి తెలియచేస్తుంటాయి. కేంద్ర ఎన్నికల సంఘానికి సమర్పించిన 2022 ఆడిట్ రిపోర్టు ప్రకారం బీఆర్ఎస్ గా మారిన టీఆర్ఎస్ ఆదాయం ఒక్క ఏడాదిలోనే ఐదు రెట్లు కంటే ఎక్కువ పెరిగింది. తెలంగాణలో అధికార పార్టీ ఆదాయం గతేడాది మార్చి 31 నాటికి రూ. 37.65 కోట్లుగా ఉంది. ఒక్క ఏడాది తిరిగే సరికి రూ. 218.11 కోట్ల ఆదాయం లభించింది. ఈ మేరకు ఈ ఏడాది మార్చి 31నాటికి తమ ఆదాయ లెక్కలను బీఆర్ఎస్.. కేంద్ర ఎన్నికల సంఘానికి అందజేసింది. ఎలక్టోరల్ బాండ్ల రూపంలో ఏకంగా రూ. 153 కోట్ల ఆదాయం సమకూరిందని బీఆర్ఎస్ తెలిపింది. ఎలక్టోరల్ ట్రస్టుల ద్వారా రూ. 40 కోట్లు వచ్చాయని, ఇతర ఆదాయాల రూపంలో రూ. 16 కోట్లు సమకూరినట్టు తెలిపింది. ఏడాది కాలంలో రూ. 27.93 కోట్ల ఖర్చు అయినట్టు వెల్లడించింది. మొత్తంగా రూ. 190 కోట్ల నికర ఆదాయం లభించిందని తెలిపింది. దాంతో, తమ తాజా ఆస్తుల విలువ రూ. 480.75 కోట్లకు చేరుకుందని వివరించింది. గత ఆర్థిక సంవత్సరం నాటికి పార్టీ ఆస్తుల విలువ రూ. 288.24 కోట్లు ఉండగా.. ఏడాది తిరిగే సరికి దాదాపు రెట్టింపు అవడం గమనార్హం.

# 20 ఏండ్ల భూసమస్య పరిష్కారం

-మొదటి పేజి తరువాయి

సీఎం కేసీఆర్ ధరణి తీసుకురావడంతో తమకు కొత్త పట్టాదారు పాసుపుస్తకాలు వస్తాయని రైతుల్లో నమ్మకం కలిగింది. తమకు పట్టాదారు పాసుపుస్తకాలు రాలేదని, రైతుబంధు, రైతుబీమా వస్తలేదని రైతులు ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు ముందు తమ గోడు వెళ్లబోసుకున్నారు.

ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ శరత్‌ను ఆదేశించారు. దీంతో రెవెన్యూ, అటవీ శాఖ అధికారులు బిడకన్నె గ్రామంలో మకాం వేశారు. వారం రోజులుగా సర్వే నిర్వహించి భూ సమస్య పరిష్కారానికి చర్యలు ప్రారంభించారు. ధరణిలో జీఎల్ఎం (గ్రివెన్స్ ల్యాండ్ మాటర్స్) ఆప్షన్ ఇవ్వడంతో కలెక్టర్ శరత్ గ్రామంలో ప్రత్యేకంగా ఓ మీసేవా కేంద్రాన్ని ఏర్పాటు చేయించారు. 146 మంది రైతులకు సంబంధించి జీఎల్ఎం కింద దరఖాస్తు చేయించి పట్టాదారు పాసుపుస్తకాల జారీకి మార్గం సుగమం చేశారు. 20 ఏండ్లకుపైగా పూర్తికాని భూ సమస్యను సీఎం కేసీఆర్ ప్రభుత్వం పరిష్కరించింది.

మంగళవారం మంత్రి హరీశ్‌రావు 146 మంది రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రైతులు, బిడకన్నె గ్రామస్థులు హరీశ్‌రావుకు ఘన స్వాగతం పలికారు. ఎడ్లబండిపై మంత్రిని ఊరేగించి సన్మానించారు. పట్టాలు అందజేసిన అనంతరం మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ వల్ల బిడకన్నె గ్రామ రైతుల భూ సమస్య పరిష్కారమైందని చెప్పారు. పైసా ఖర్చులేకుండా గ్రామంలోనే మీసేవ కేంద్రం ఏర్పాటు చేసి భూ సమస్య పరిష్కరించినట్టు తెలిపారు. ధరణి వల్ల 146 మందికి పట్టాదారు పాసుపుస్తకాలు వచ్చాయని అన్నారు. బుధవారం నుంచి ఈ రైతులకు రైతుబంధు డబ్బులు పడటంతోపాటు రైతు బీమా వర్తించనున్నట్టు తెలిపారు.

# మూలాలను మరవొద్దు

-మొదటి పేజి తరువాయి

చెప్పారు. రాజ్యాంగం మహిళలకు అనేక అవకాశాలు కల్పించిందని, వాటి గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని సూచించారు. అన్ని విషయాల్లో అమెరికాతో పోల్చుకోవద్దని, భారత్‌లో జనాభాకు, అమెరికాలో జనాభాకు చాలా వ్యత్యాసం ఉన్నదని వివరించారు. భారత్‌లో ఉన్నన్ని కులాలు, భాషలు, వైవిధ్యం అమెరికాలో లేవని గుర్తు చేశారు. తల్లిదండ్రులు చిన్నతనం నుంచే పిల్లలకు విలువలు నేర్పించాలని ఉద్బోధించారు.

**ప్రధానమంత్రివి అయితే ఏం చేస్తావు?**

ప్రధానమంత్రివి అయితే ఏం చేస్తావని వరుణ్ అనే ఒక విద్యార్థిని రాష్ట్రపతి అడిగారు. దీనికి ఆ విద్యార్థి బదులిస్తూ తాను ఒకవేళ ప్రధానమంత్రిని అయితే ఈ దేశాన్ని సంస్కారంతో నింపే ప్రయత్నం చేస్తానని, మన కళలు, సంస్కృతి, సంగీతం వంటివి పునరుజ్జీవింపజేసే ప్రయత్నం చేస్తానని చెప్పాడు. తొలుత కేశవ్ మెమోరియల్‌లో ఏర్పాటుచేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను రాష్ట్రపతి సందర్శించారు. కార్యక్రమంలో గవర్నర్ తమిళిసై, కేంద్ర పర్యాటకశాఖ మంత్రి కిషన్‌రెడ్డి, రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ మంత్రి సత్యవతి రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాస్వామ్యంలో పోలీసుది కీలక పాత్ర**

ప్రజాస్వామ్యాన్ని కాపాడటంలో పోలీసులు కీలకపాత్ర పోషిస్తున్నారని, దేశం కోసం ప్రాణాలు అర్పించిన వారి సేవలు అమూల్యమని రాష్ట్రపతి ద్రౌపదీముర్మ కొనియాడారు. హైదరాబాద్‌లోని సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ పోలీస్ అకాడమీలో ఐపీఎస్ శిక్షణ తీసుకుంటున్న అధికారులతో సమావేశమయ్యారు. పోలీసులకు అప్రమత్తత, నిజాయితీ, సున్నితత్వం అవసరమని పేర్కొన్నారు. పీడితులు, బలహీనవర్గాలకు పోలీసులు అండగా నిలవాలని సూచించారు. దేశంలో మహిళా ఓటర్ల శాతం పెరగడం భారత ప్రజాస్వామ్యం సాధించిన అతిపెద్ద విజయమని పేర్కొన్నారు. స్త్రీలకు అధిక ప్రాధాన్యం ఇవ్వడం సమగ్రాభివృద్ధికి దోహదం చేస్తుందని అభిప్రాయపడ్డారు. నార్వే, స్వీడన్, డెన్మార్, బ్రిటన్ దేశాల్లోని పోలీసుల్లో 30 శాతం మంది మహిళలే ఉంటారని, ఆ దేశాలు మానవాభివృద్ధి సూచికల్లోనూ మెరుగ్గా ఉన్నాయని గుర్తుచేశారు. మహిళా పోలీసు అధికారులు దుర్భర పరిస్థితుల్లో ఉన్న తోటి స్త్రీలకు సాయపడాలని సూచించారు. అప్పుడే సమాజంలో గొప్ప మార్పు కనిపిస్తుందని అన్నారు. ఆ తర్వాత రాష్ట్రపతి మిధానీలోని వైడ్ ప్లేట్ మిల్‌ని ప్రారంభించారు. అకడి విశేషాలను మిధానీ సీఎండీ సంజయ్‌కుమార్‌ఝాను అడిగి తెలుసుకున్నారు.

# కొత్త వేరియంట్‌తో ముప్పులేదు

-మొదటి పేజి తరువాయి

గుమిగూడ వద్దని సూచించారు. మంగళవారం గాంధీ దవాఖానలో మాక్‌డ్రిల్‌లో భాగంగా సూపరింటెండెంట్, డిప్యూటీ డీఎంఈ డాక్టర్ ఎం రాజారావు, ఆర్ఎంవో డాక్టర్ జయకృష్ణతో కలిసి ఓపీ, ఎమర్జెన్సీ వార్డు, ఆక్సిజన్ ప్లాంట్, లిక్విడ్ సిలిండర్ల విభాగాలను సందర్శించారు.

అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కేంద్రం సూచన మేరకు కొవిడ్ వ్యాప్తికి అవకాశాలు ఉన్నందున, ముందస్తుగా ఇక్కడి పరిస్థితులను, చేపట్టిన చర్యలను కొవిడ్ పోర్టల్‌లో అప్‌డేట్ చేస్తున్నామని చెప్పారు. తాము ఆర్‌టీపీసీఆర్ ల్యాబ్‌లను తిరిగి ప్రారంభించామని, కొవిడ్ టెస్ట్‌ల కోసం రీ-ఏజెంట్లను కూడా సిద్ధం చేశామని తెలిపారు. రాష్ట్రంలో 28 వేల ఆక్సిజన్ బెడ్లు, 1800 వెంటిలేటర్ బెడ్లు అందుబాటులో ఉన్నాయని, సరిపడా వైద్యులు, సిబ్బంది ఉన్నారని, పూర్తిస్థాయిలో మందులు, వైద్య పరికరాలు సిద్ధంగా ఉన్నాయని వివరించారు. వ్యాక్సినేషన్ విజయవంతం కావడంతో ప్రజల్లో ఇమ్యూనిటీ పెరిగిందని అన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వైరస్ వ్యాప్తి నివారణలో సహకరించాలని కోరారు.

# ఆర్టీసీలో బుకింగ్‌లపై 10% రాయితీ

-మొదటి పేజి తరువాయి

రిజర్వేషన్ బుకింగ్‌కు ఈ రాయితీ వర్తిస్తుందని, వచ్చే ఏడాది జనవరి 31 వరకు ఇది అమల్లో ఉంటుందని పేర్కొన్నది. ప్రయాణికులపై ఆర్థిక భారాన్ని తగ్గించాలని ఈ నిర్ణయం తీసుకొన్నట్టు టీఎస్ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్, ఎండీ వీసీ సజ్జనార్ తెలిపారు.

# నేడు రామప్పకు రాష్ట్రపతి

-మొదటి పేజి తరువాయి

సాయంత్రం 5 గంటల 15 నిమిషాలకు రాష్ట్రపతి హెలికాప్టర్ ల్యాండ్ అవుతుంది. అక్కడి నుంచి రాష్ట్రపతి నిలయానికి ద్రౌపది ముర్ము రోడ్డు మార్గంలో చేరుకుంటారు. అంతకుముందు ఇవాళ మధ్యాహ్నం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నారాయణగూడలోని కేశవ్ మెమోరియల్ కళాశాలను సందర్శించారు. అక్కడి విద్యార్థులు, బోధనా సిబ్బందితో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇవాళ సాయంత్రం నేషనల్ పోలీస్ అకాడమీని సందర్శించారు. 74వ బ్యాచ్ ట్రైనీ ఐపీఎస్ ల నుంచి రాష్ట్రపతి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం నేషనల్ పోలీస్ అకాడమీ అధికారులతో రాష్ట్రపతి సమావేశమయ్యారు. అకాడమీలోనే దాదాపు 1 గంట 25 నిమిషాల పాటు రాష్ట్రపతి గడిపారు. ఆ తర్వాత మిధానిలో ఏర్పాటుచేసిన వైడ్ ప్లేట్ మిల్ ప్లాంట్ ను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రారంభించారు.

**విజిట్ లో పాల్గొనే అధికారులకు కొవిడ్ పరీక్షలు..**

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రామప్ప సందర్శనకు రానున్న నేపథ్యంలో ములుగు జిల్లా అధికార యంత్రాంగం సమాయత్తమైంది. ఆమె విజిట్ లో పాల్గొనే ఆఫీసర్లకు, సిబ్బంది కి కొవిడ్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. కలెక్టర్ కృష్ణ ఆదిత్య, ఐటీడీఏ పీవో, ఇతర ఉన్నతాధికారులు అందరికీ కొవిడ్ పరీక్షలు చేశారు.

# ఫామ్ హౌస్ ఫైల్స్ అట్టర్ ఫ్లాప్

-మొదటి పేజి తరువాయి

ఫాంహౌస్ ఘటన అనంతరం నలుగురు ఎమ్మెల్యేలను ప్రగతిభవన్ లో ఎందుకు బంధించారని నిలదీశారు. బురదలో నుంచే కమలం పువ్వు వికసిస్తుందని.. కానీ కమలానికి ఎలాంటి బురద అంటదని కిషన్ రెడ్డి అన్నారు. కేసీఆర్ తాటాకు చప్పుళ్లకు భయపడే ప్రసక్తే లేదని చెప్పారు. పార్టీ ఫిరాయింపుల గురించి కేసీఆర్ మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. ఫాం హౌస్ కేసులో హైకోర్టు తీర్పును స్వాగతిస్తున్నామన్న కిషన్ రెడ్డి న్యాయస్థానాలపై తమకు పూర్తిగా నమ్మకం ఉందని స్పష్టం చేశారు. తప్పులను కప్పిపుచ్చుకోవడానికి కేసీఆర్ కొత్త డ్రామాలకు తెరలేపాడని కిషన్ రెడ్డి విమర్శించారు. కేసీఆర్ ప్రభుత్వానికి ప్రజాస్వామ్యంపై విశ్వాసం లేదని.. ఫాంహౌస్ పేరుతో కుట్రలకు తెరలేపారని మండిపడ్డారు. కోర్టులు మొట్టికాయలు వేసినా కేసీఆర్ సర్కార్ తీరులో మార్పు రావడం లేదన్నారు. ఇతర పార్టీలపై బురద జల్లడం బీఆర్ఎస్ కు అలవాటేనని మండిపడ్డారు.

# పొలం దున్ని, నాటేసిన మంత్రి ఎర్రబెల్లి..

-మొదటి పేజి తరువాయి

నేడు తన స్వగ్రామం పర్వతగిరిలోని సొంత పొలంలో పనులు జరుగుతుంటే చూసి, వెంటనే పొలంలోకి దూకి.. గొర్రు పట్టి ఎడ్లను సై అన్నారు.. అయిచ్చారు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖల మంత్రి శ్రీ ఎర్రబెల్లి దయాకర్ రావు. అందరితో కలిసి.. గొంతు కలిపి నాట్లు వేశారు. దండగ అన్న వ్యవసాయాన్ని సీఎం కేసీఆర్ పండగ చేస్తే... ఆ వ్యవసాయాన్ని మంత్రులు కూడా పొలంలోకి దిగి బురద గొర్రు కొడుతున్నారు. మా నాయకుని ఆశయ సాధనలో అడుగులు వేస్తాం అనడమే కాదు.. నేరుగా వ్యవసాయం చేస్తాం.. రైతు రాజు అయితే.. రాజు కూడా రైతు అనే దానిని రుజువు చేస్తున్నారు. కూలీలు, రైతులు, విద్యార్థులు, ఉద్యోగులు, అధికారులు, మంత్రులు కూడా ఇష్టంగా వ్యవసాయం చేయడంతో నేడు తెలంగాణ రాష్ట్రం దేశానికి అన్నపూర్ణగా మారింది. గతంలో నెర్రెలు పారిన పొలాలు.. స్వరాష్ట్రంలో ఇప్పుడు పచ్చని పంట పొలాలతో కళకళ లాడుతున్నాయి.. అన్నదాత కళ్లలో ఆనందం పండిస్తున్నాయి. అపర భగీరథుడు కేసీఆర్ ఆలోచనలతో ప్రాజెక్టులు రూపొంది, నీళ్లు పరవళ్ళు తొక్కుతుంటే.. చెరువులు కుంటలు, నిండి ఉప్పొంగుతుంటే.. మంత్రులు కూడా సొంత పొలాల్లో దిగి వ్యవసాయం చేస్తుంటే.. ఊరు వాడ, చేను చెలక మళ్ళీ ప్రాణం పోసుకుని పరవశిస్తున్నాయి. నా తెలంగాణ కోటి ఎకరాల మగాణా అన్న నినాదం నిజం అయింది.

శుభ తెలంగాణ
RNI-TELTEL/2017/72695
ఉన్నది ఉన్నట్టుగా రాసే తెలుగు దినపత్రిక
బుధవారం | మేడ్చల్
28 డిసెంబర్ 2022
www.subhatelangana.in


# నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యం..





- నాగోల్, మన్సూరాబాద్ డివిజన్లలో నాలుగు కోట్ల 67 లక్షలు రూపాయలతో అభివృద్ధి పనుల శంకుస్థాపన
- ఎమ్మెల్యే దేవీ రెడ్డి సుధీర్ రెడ్డి
- మన్సూరాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి
- నాగోల్ డివిజన్ కార్పొరేటర్ పవన్

**ఎల్బీనగర్ :** ఎల్బీనగర్ నియోజకవర్గం మన్సూరాబాద్ డివిజన్ పరిధిలో పలు కాలనీలలో అభివృద్ధి పనుల శంకుస్థాపన సుమారు రెండు కోట్ల 15 లక్షల రూపాయల వ్యయంతో ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి వివిధ కాలనీలలో శంకుస్థాపన చేశారు. వినాయక్ నగర్, ఆర్టీసీ కాలనీ, ఆర్టీసీ సూపర్వైజర్ కాలనీ, సి ఎస్ ఆర్ కాలనీ శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఉప్పల విఠల్ రెడ్డి, బోడో బిక్షపతి, మహిళా అధ్యక్షురాలు కొసనం ధనలక్ష్మి, సిఎస్ఆర్ ఫేస్ టు అధ్యక్షుడు పంజల రమేష్, సెక్రటరీ సింహాద్రి, డివిజన్ మాజీ అధ్యక్షులు టంగుటూరి నాగరాజు, జగదీష్ యాదవ్, వెంకట్ రెడ్డి, జెక్కిడి రఘువీర్ రెడ్డి, యాదగిరి, విజయ భాస్కర్ రెడ్డి, పరంధా నర్సింగ్, నరహరి, శెట్టి, జగదీష్ కుమార్, పలు కాలనీ అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, డివిజన్ సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

**- దశలవారీగా పార్టీలకు అతీతంగా ప్రతి డివిజన్ అభివృద్దే లక్ష్యం...**

కొత్తపేట డివిజన్ పరిధిలో వివిధ కాలనీలలో సుమారు రెండు కోట్ల 12 లక్షల రూపాయల వ్యయంతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి మంగళవారం రోజున శంకుస్థాపనలు చేశారు. న్యూ మారుతి నగర్ ఈస్ట్ నందు స్ట్రాంగ్ వాటర్ డ్రైన్ 77 లక్షల రూపాయలు, కమర్షియల్ టాక్స్ కాలనీలో సిసి రోడ్డు పనులకు సుమారు 55 లక్షలు,ప్రజాయ్ నివాస్ పేస్టు నందు యుజిడి రిమోడలింగ్ సుమారు 12 లక్షల రూపాయలు, న్యూ నాగోల్ కాలనీ నందు సిసి రోడ్డు పనులకు సుమారు 17 లక్షల రూపాయలు, ఎస్ ఎల్ ఎం ఎస్ హాస్పిటల్ న్యూ నాగోల్ కాలనీ నందు సిసి రోడ్డు పనులకు సుమారు 51 లక్షల రూపాయలు, స్నాపురి కాలనీ నందు సిసి రోడ్ రిజిస్ట్రేషన్ పనులకు సుమారు 52 లక్షల రూపాయలతో శంకుస్థాపనలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని ప్రధాన సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కారం చేయడం జరుగుతుందన్నారు. నియోజకవర్గ అభివృద్ధి తన లక్ష్యమని తెలిపారు పనులు వెంటనే ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ పవన్, మాజీ కార్పొరేటర్ సాగర్ రెడ్డి, సీనియర్ నాయకులు లింగాల నాగేశ్వరరావు, అనంతుల రాజిరెడ్డి, డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు లింగాల రాహుల్ గౌడ్, దేవి రెడ్డి శ్వేత రెడ్డి, మహేష్ రెడ్డి, దీప్లాల్, ఉదయ్, జోగు రాములు, శ్రీశైలం గౌడ్, నగేష్, ఇటికల యాదగిరి, వరుణ్, చంద్ర, జాంగిర్, బాబుగౌడ్, బట్టు అంజయ్య, గాలయ్య, బాలాజీ, విజయ్, రూప, మాలతి, జైపాల్, పలు కాలనీల అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## కాశమోనిగుట్టలో 3.40 కోట్లతో మిషన్ భగీరథ ఓవర్ హెడ్ సర్వీస్ రిసర్వాయరు

- ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి



తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని కాశమోనిగుట్టలో 3.40 కోట్ల రూపాయల వ్యయంతో 25 లక్షల లీటర్ల సామర్థ్యం గల మిషన్ భగీరథ ఓవర్ హెడ్ సర్వీస్ రిసర్వాయరు, రాజా రంజిత్ ప్రైమ్ హోమ్స్ కాలనీలో మిషన్ భగీరథ పైప్ లైనులకు, ఓహెచ్ఎస్ఆర్ %ు% పైపులైన్ లకు శంకుస్థాపనకు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి, చైర్మన్ మాల్ రెడ్డి అనురాధ రెడ్డి, వైస్ చైర్మన్ హరిత దన్ రాజ్ గౌడ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్లు కరాడి శ్రీలత అనిల్ కుమార్, కళ్యాణ్ నాయక్, కౌన్సిలర్ మేతిరి అనురాధ దర్శన్, వివిధ పార్టీల కౌన్సిలర్లు, కొత్తకుర్మ సత్తయ్య, వంగేటి లక్ష్మారెడ్డి, తుర్కయంజల్ మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వేముల అమరేందర్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, సానిక నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 'లోటస్ ల్యాప్ స్కూల్లో' సైన్స్ ఫెయిర్

- పర్యావరణాన్ని కాపాడకపోతే మానవ మనుగడకు ముప్పు



**ఎల్బీనగర్ :** ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలోని పకృతి, పర్యావరణంపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ దిల్సుఖ్నగర్ లోటస్ ల్యాప్ పాఠశాలలో ఏర్పాటుచేసిన సైన్స్ ఫెయిర్ విశేషంగా ఆకట్టుకుంది ప్రకృతిని కాపాడుదాం మానవాళిని రక్షించుకుందాం అనే నినాదంతో సైన్స్ ఫెయిర్ వేడుకను మంగళవారం రోజున లోటస్ ల్యాప్ స్కూల్లో అట్టహాసంగా జరిగింది. విద్యార్థులు తయారుచేసిన సేవ్ ది ప్లానెట్, సేవ్ ది ఎర్త్, సోర్స్ ఆఫ్ వాటర్, టైమ్ ఆఫ్ పొల్యూషన్స్ తదితర లాంటి ప్రాజెక్టులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచి బహుమతులు గెలుపొందారు. వారి ప్రాజెక్టుల గురించి విద్యార్థులు ఇచ్చిన ప్రజెంటేషన్ ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా తెలంగాణ గ్రీన్ అంబాసిడర్ లోటస్ ల్యాప్ విద్యాసంస్థల చైర్మన్, లయున్ డాక్టర్ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ... మనిషి రోజువారి జీవన గమనంలో విలాసాలకు పోయి వినాశనాన్ని కోరి తెచ్చుకుంటున్నారు. వృక్ష సంపద లేని భూ వలయం ఎడారిలా మారుతుందని, కాబట్టి విద్యార్థులకు మొక్కలు నాటడంపై అవగాహన కల్పించి, పర్యావరణ పరిరక్షణ బాధ్యతను గుర్తు చేయడం జరిగిందన్నారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి చేతిలో ఉందన్నారు. పర్యావరణాన్ని కాపాడకపోతే మానవ మనుగడకు ముప్పు వాటిల్లుతుందని తెలిపారు. అనంతరం సైన్స్ ఫెయిర్ గెలుపొందిన విద్యార్థులకు ఆయన బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో లోటస్ ల్యాప్ ప్రిన్సిపాల్ పద్మ, వైస్ ప్రిన్సిపాల్ మాధవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## నేడే డయల్ యువర్ డి.యం కార్యక్రమం

- సూర్యాపేట డిపో మేనేజర్



సూర్యాపేట జిల్లా కేంద్రంలోని టి.యస్.ఆర్టీసీ సూర్యాపేట డిపో యందు డయల్ యువర్ డి.యం కార్యక్రమం ఏర్పాటు ఉదయం 11 గంటల నుంచి 12 గంటల వరకు ప్రయాణికులు వారి సూచనలు మరియు సమస్యలు తెలియపరుచుటకు సూర్యాపేట డిపో మేనేజర్ 9959226306 గల ఫోన్ నెంబర్ కు డయల్ చేయగలరు కావున ఇట్టి అవకాశాన్ని పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోగలరని తెలిపారు.

## తీరనున్న కల్వంచ రోడ్డు సమస్య

- ఎమ్మెల్యేలు మంచిరెడ్డి కిషన్ రెడ్డి,దేవిరెడ్డి సుదీర్ రెడ్డి



**ఎల్బీనగర్ :** పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీలోని కల్వంచలో బస్ డిపో నుండి కల్వంచ వరకు రోడ్డు వెడల్పు పనుల కొరకై టిఎస్ఆర్టిసి చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ రెడ్డి, అధికారులతో చర్చించిన ఎమ్మెల్యేలు మంచిరెడ్డి కిషన్ రెడ్డి, దేవిరెడ్డి సుధీర్ రెడ్డి స్థానిక నాయకులు. అనంతరం ఎమ్మెల్యేలు రోడ్డు ప్రపోజల్ లెటర్లను చైర్మనుకు అందజేశారు. సానుకూలంగా స్పందించిన చైర్మనుకు ఎమ్మెల్యేలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హయత్ నగర్ మాజీ కార్పొరేటర్ సామా తిరుమలరెడ్డి, టిఆర్ఎస్ సీనియర్ నాయకుడు భాస్కర సాగర్, కల్వంచ కాలనీ అధ్యక్షుడు, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

## గౌడ కులస్తుల సామాజిక అవసరాల కోసం స్థలం కేటాయించాలని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు కి వినతి...



**కుత్బుల్లాపూర్ :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని దేవేందర్ నగర్ కు చెందిన శ్రీనూతన గౌడ సంఘం కులస్తులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ని శంభీపూర్ లోని కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. దేవేందర్ నగర్ లో గౌడ కులస్తుల సామాజిక అవసరాల కోసం స్థలం కేటాయించాలని వినతిపత్రం అందజేశారు. స్పందించిన ఎమ్మెల్సీ మాట్లాడుతూ సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, శ్రీనూతన గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పటేల్ వెంకటేష్ గౌడ్, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు గోపాల్ గౌడ్, రవీందర్ గౌడ్, యాదగిరి గౌడ్, ప్రభాకర్ గౌడ్, సత్యప్రకాష్ గౌడ్, రవీందర్ కుమార్, సాయి గౌడ్, రాజు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు అండ సీఎంఆర్ఎఫ్ సహాయనిధి



- నిరుపేదల ఆరోగ్యానికి అండగా నిలుస్తూ వారి ఆర్థిక స్వాలంభనే లక్ష్యంగా గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుంది...
- నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ?
- ఆపదలో ఉన్న అభాగ్యులకు అండగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక భరోసా కల్పిస్తోంది.
- ప్రజల సంక్షేమం తెలంగాణ సర్కారు నినాదం...
- తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి మరియు ఆర్ డబ్ల్యూ ఎస్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అదేశాల మేరకు...
- కొడకండ్ల మండల, రామవరం గ్రామనికి చెందిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు ను లబ్ధిదారుడు అయిన ఎండీ బషీర్ 37,500 రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కును అందించిన...
- మండల పార్టీ అధ్యక్షుడు సిందే రామోజీ
- ఎఫ్ ఎస్ సి ఎస్ వైస్ చైర్మన్ మేటి సోమరములులి
- స్థానిక సర్పంచ్ మందుల శిరీష్-మల్లేష్
- ఎంపీటీసీ చెంచు మణెమ్మ-

ఇ కార్యక్రమంలో గ్రామపార్టీ అధ్యక్షుడు ఎండీ యాకుబ్, నాయకులు ,ఆంజనేయులు, యూత్ అధ్యక్షుడు , రణధీర్ , సిందే సందీప్,కే సురేష్, నాగయ్య, శ్రీను, ఐలయ్య, మరియు పార్టి ముఖ్య నాయకులు,గ్రామాప్రజలు తదితరులు పాల్గొన్నారు...

## స్పీడ్ సైన్ బోర్డులు, రోడ్డు నిర్మాణ మరమ్మతులు,చేపట్టాలి .

- బస్టాండ్ మరియు, సర్కిల్ సిగ్నల్ ఏర్పాటు చేయాలి.
- బస్సులు బస్టాండ్ లో ఆపాలి.
- సిపిఐ గూడూరు మండల కన్వీనర్ మాలోతు. రవీందర్ నాయక్.

**మహబూబాబాద్ :** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం కేంద్రంలో సిపిఐ పార్టీ గూడూరు మండల కన్వీనర్ మాలోత్.రవీందర్ నాయక్ మండల కేంద్రంలో పర్యటించి పలు సమస్యలపై జిల్లా ఉన్నతాధికారులకు సమస్యలను వివరించి ఆ సమస్యల మీద అధికారులు దృష్టి సారించకపోవడం శోచనియంశమని ఆయన అధికారులకు తెలియజేశారు. కంబాలపల్లి నుండి హైవే రోడ్డు మరమ్మతులు ఇంకా చేపట్టనందుకు అధికారులు ఈ సమస్యను పట్టించుకోకపోవడం వల్ల హైవే మీద నుండి వెళ్లే వాహనాలకు అంతరాయం కలిగిస్తూ, ప్రమాదాలు జరుగుచున్నవి. అదేవిధంగా నిర్మాణ పనులు జాప్యం చేస్తూ సైడ్ లైన్ సిగ్నల్స్ పెట్టకపోవడం అనే అంశాలపైన మరియు కాంట్రాక్టర్ కు నిధులు మంజూరైన బ్రిడ్జీల నిర్మాణం ఎందుకు చేపట్టట్లేదో కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని అధికారులకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. గూడూరు మండల అంబేద్కర్ సెంటర్లో సిగ్నల్స్ పెట్టే విధంగా అధికారులు చొరవ తీసుకొని తక్షణమే ప్రమాదాలు జరగకుండా సిగ్నల్స్ ఏర్పాటు చేయాలని గూడూరు బస్టాండ్ ను పట్టించుకోని అంతకు ముందు గత కొన్ని సంవత్సరాలలో బస్సులు బస్టాండ్ లోనే ఆగేవి. అని ప్రయాణికులు బస్టాండ్లులో మాత్రమే బస్సులు ఎక్కేవారని ఇప్పుడు బస్సులు రోడ్డు మీద ఆపడం ప్రయాణికులకు తీరని తిప్పలుగా మారిపోయింది ఇకనైనా బస్టాండ్ లోకి బస్సులు వెళ్లే విధంగా అధికారుల స్పందించి తగు చర్యలు తీసుకొని ప్రయాణికులకు సహాయపడే విధంగా రూపొందించాలని మాలో రవీందర్ నాయక్ ప్రకటన లో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భరత్, చిరంజీవి, శ్రీను,వాక్య నాయక్ తదితరులు పాల్గొన్నారు

## మృతుని కుటుంబానికి బియ్యం అందజేత.



**మహబూబాబాద్ :** మహబూబాబాద్ జిల్లా గూడూరు గ్రామపంచాయతీ పరిధిలో గల వడ్డెర గూడెం గ్రామానికి చెందిన శివరాత్రి ఇద్దయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి, 50 కేజీల బియ్యాన్ని గూడూరు మండల టిఆర్ఎస్ నాయకులు అందజేశారు.ఆ కుటుంబానికి ధైర్యం చెబుతూ బీఆర్ఎస్ పార్టీ ఎల్లవేళలా తోడుగా నీడగా ఉంటుందని బీ ఆర్ ఎస్ పార్టీ మండల నాయకులు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో ముఖ్యకార్యకర్తలు అందరూ పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి టైక్వాండో పోటీలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన గూడూరు మండల వాసి.



**మహబూబాబాద్ :** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం చంద్రుగూడెం కు చెందిన కత్తి. మేరీ రాష్ట్ర స్థాయి టైక్వాండో పోటీలో గోల్డ్ మెడల్ సాధించడం జరిగిందని, జిల్లా టైక్వాండో అధ్యక్షులు మహమ్మద్ వాజిద్ ఒక ప్రకటనలో తెలియజేసారు. వాజిద్ మాట్లాడుతూ జిల్లాకు చెందిన 25 మంది విద్యార్థులు వికారాబాద్ రాష్ట్ర స్థాయి టైక్వాండో పోటీలో మంచి ప్రతిభ కనపరచిందని ఆయన అన్నారు.కత్తి.మేరీ ప్రతిభ,నైపుణ్యం,గల విద్యార్థి అని ఆమెను ప్రశంసించారు. అలాగే విద్యార్థి భవిషత్తుకు తల్లి దండ్రులు బాటలు వేయాలని ఆయన కొనియాడారు.

# ఫార్మాసిటీ బాధిత రైతుల పాదయాత్ర






- ఫార్మాసిటీ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో కదం తొక్కిన రైతులు
- మొదటిరోజు పాదయాత్రలో 1500 మంది రైతులు
- మేడిపల్లి నుండి తుర్కయంజాల్ లోని ఆర్డీవో కార్యాలయం వరకు కొనసాగుతుంది
- ఫార్మసిటిని వెంటనే రద్దు చేయాలని రైతుల డిమాండ్

యాచారం మండలం ఫార్మా సిటి భూ బాధితుల పాదయాత్ర మేడిపల్లి ఫార్మాసిటీ వ్యతిరేక పోరాట సమితి స్తూపం నుండి తుర్కయంజాల్ లోని ఆర్డీవో కార్యాలయం వరకు రెండు రోజుల పాటు పాదయాత్ర కొనసాగనుంది. ఫార్మాసిటీ వ్యతిరేక పోరాట సమితి ఫార్మాసిటీ వ్యతిరేక కమిటీ అధ్యక్షుడు శ్రీకాంత్,పర్యావరణవేత్త కవుల సరస్వతి ఆధ్వర్యంలో భారీ ఎత్తున నాలుగు గ్రామాల రైతులు పాదయాత్రలో పాల్గొన్నారు.

ఈ పాదయాత్రలో రైతులు పెద్ద ఎత్తున అంటే దాదాపుగా 1500 మంది రైతులు ట్రాక్టర్లను నడుపుకుంటూ పాదయాత్రలో వెళుతుండగా ఆటపాటలు డప్పు వాయిదాలతో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో మొదటి రోజు ఇబ్రహీంపట్నం వరకు కొనసాగింది.ముందుగా ఫార్మసిటీ లో భూములు కోల్పోయిన రైతులు చేసే పాదయాత్ర కు మద్దతుగా మాజీ ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి,యాచారం మండల ఎంపిపి కొప్పు సుకన్య,వైస్ ఎంపిపి శ్రీనివాస్ రెడ్డి వివిధ పార్టీ నాయకులు,నాలుగు గ్రామాల సర్పంచులు,ఎంపీటీసీలు రైతుల చేస్తున్నటువంటి పాదయాత్రలో మేమున్నామని రైతులతో పాటు నడిచారు.ఫార్మాసిటీ ని వెంటనే రద్దు చేయాలని యాచారం మండల తాసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఆన్ లైన్,ఫణిలో లో వెంటనే పేరు నమోదు చేయాలని..బాధితుల రైతులకు రైతు బంధు వెంటనే అమలు చేయాలి, నిషేధ జాబితా లిస్ట్ లో నుండి రైతుల భూముల్ని తొలగించాలి...అంటూ ఫార్మాసిటీ ని రద్దు చేయాలంటూ నినాదాలు చేస్తు, మా భూముల్ని ఇచ్చేది లేదంటు, రైతులు డిమాండ్స్ చేస్తు పాదయాత్ర కొనసాగిస్తున్నారు. ఫార్మాసిటీ యాచారం మండలంలో ఏర్పాటు చేస్తే పర్యావరణపరంగా తీవ్రంగా నష్టం వాటిల్లుతుందని పరిశ్రమల నుండి వెలువడే కాలుష్యంతో పీల్చే గాలి కూడా కలుషితం అవుతుందని ఊపిరితిత్తులు పాడై చర్మ వ్యాధులు క్యాన్సర్ వంటి జబ్బులతో ప్రజలు రోగాల బారిన పడి జనజీవనం హస్తవ్యస్తమవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే ఫార్మసిటీని రద్దు చేయాలని కోరారు.

**ఫార్మసిటీ భూములు కోల్పోయిన రైతుల ప్రధాన డిమాండ్స్ :**

- ఫార్మాసిటీని వెంటనే రద్దు చేయాలి.
- ఆన్ లైన్ పహానీలో రైతుల పేర్లు వెంటనే నమోదు చేయాలి.
- బాధిత రైతులకు రైతు బంధు వెంటనే అమలు చేయాలి.
- క్రాప్లోన్స్ వెంటనే అమలు చేయాలి.
- నిషేధిత జాబితా లిస్టులో నుండి రైతుల భూములను. బేషరతుగా తొలగించాలి.



# రాజేష్ పుట్టినరోజు సందర్బంగా పండ్లు పంపిణి



హనుమకొండ జిల్లా లోని కాకతీయ యూనివర్సిటీ రజక విద్యార్థి సంఘం ఇంచార్జ్ కోరపల్లి రాజేష్ పుట్టిన రోజు పురస్కరించుకొని కేయు బీఆర్ఎస్వి అధ్యక్షులు బైరాపాక ప్రశాంత్ ఆధ్వర్యంలో యూనివర్సిటీ లైబ్రరీ వద్ద కేకు కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రెడ్డీ కాలనీ లోని అతిధి అనాధా ఆశ్రమంలో అనాధాశ్రమంలో పిల్లలకి పండ్లు మరియు స్విట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ వృధా ఖర్చులు చేయకుండా అనాధ పిల్లలకు సేవ చేయాలని ఆలోచనలో భాగంగా ప్రతి పుట్టినరోజు అనాధాశ్రమంలో జరుపుకోవడం చాలా సంతోషంగా ఉంది అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పరశు రాములు,బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు సూర్య కిరణ్ వర్మ కలకోట సుమన్ దగ్గుల వినోద్ ఐలోని అభిషేక్ నంచర్ల రాజు, నరేష్ తదితర బీసీ సంఘాల నాయకులు పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్నారు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు.

## ప్రజలకు అందుబాటులో సేవా కార్యక్రమం

- **అనుక్షణం ప్రజాసేవలో ఎ.కమల్**







**వరంగల్** :ఎ.కమల్ అతి చిన్న వయస్సులో ఆర్గనైజేషన్ స్తాపించారు (మదర్ తెరిస్సా వ్యవస్తాపకుడు )తీవ్ర కరొనా కాలములో పేదలకు అన్నీ విదాలుగా అండగా నిలిచి సేవలు అందించారు సామాజిక సెవలో యువత పాత్ర చాలా ముఖ్యం అని తెలిపారు మళ్ళీ కరొనా వ్యాపిస్తున్నా తరనములో ప్రజలు అప్రమత్తంగా మరియు పలు జాగ్రత్తలు తిసుకొవాలని మరియు నూతన సంవత్సర వేడుకలో రోడ్డు బద్రత మరియు అల్కహాల్ విషయములొ పలు జగ్రత్తలు పాటించాలి అని తెలిజేసారు....

## కల్తీ మద్యం తయారు చేసే ముఠా అరెస్ట్



**ఇబ్రహీంపట్నం :**ఇబ్రహీంపట్నంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఎక్సైజ్ శాఖ సూపరడెంట్ రవీందర్ రావు మాట్లాడుతూ ఈ నెల 16 వ తేదీన ఇబ్రహీంపట్నం ఎక్సైజ్ సిఐ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో అనుమానిత మొంది గౌరెల్లి గ్రామానికి చెందిన చెట్టుపల్లి రాజు వద్ద గల మద్యంను పరీక్షించగా నకిలీ మద్యం అని నిర్దారణ కావడం జరిగిందని సుపెరడెంట్ రవీందర్ రావు వెల్లడించారు.ఈ ముఠా గ్రామీణ ప్రాంతాలోని టార్గెట్ చేసుకొని నకిలీ మద్యంను దళారుల ద్వారా గ్రామీణ ప్రాంతాలకు సరఫరా చేశారు,తీగలాగితే డొంక కదిలిందని చెప్పారు.నకిలీ మద్యం ముఠా రాకెట్ మూలాల ఒరిస్సా రాష్ట్రంలోని దంగ్లీ ప్రాంతంలో ఉన్నవాని తెలుసుకొని ప్రభుత్వం యొక్క అనుమతి తీసుకొని వెళ్ళమన్నారు.తెలంగాణ లేబులతో ఉన్నటువంటి 20 కటన్ల నకిలీ మద్యం,2000ల లీటర్ల స్పిరిట్ గల ట్యాంక్ లను కూల్చివేశామని అన్నారు,నకిలీ మద్యం యొక్క ప్రధాన నిందితుడు కొండల్ రెడ్డి అలియాస్ శివరెడ్డి అని 15 మంది కలిసి నకిలీ మద్యం రాకెట్ ను నడిపించారని,వీరు ఈ నకిలీ మద్యంను మూడు రాష్ట్రలలో ఒరిస్సా,తెలంగాణ,ఆంద్రప్రదేశ్లకు సరఫరా చేసారని చెప్పారు.ఇప్పటి వరకు 8మంది నింధితులను అదుపులోకి తీసుకున్నామని,మిగితా వారికోసం గాలింపు చర్యలు చేపట్టామన్నారు,320 కటన్ల మద్యం,స్వీఫ్ట్ కార్,బుల్లెట్ బైక్ లను సీజ్ చేసినట్లు అన్నారు.

## తాసిల్దార్ కార్యాలయం ముందు రైతు ధర్నా నిరసన సమస్యలను పరిష్కరించాలి

**భారతీయ జనతా పార్టీ శ్రేణులు డిమాండ్...**

జరిగిన రాష్ట్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా రైతు ధర్నా మానుకోట జిల్లా భారతీయ జనతా పార్టీ పిలుపుమేరకు తెలంగాణ రాష్ట్రం లోని రైతుల సమస్యలను వెంటేనే పరిశీలించాలి కోరుతున్న మానుకోట జిల్లా కేంద్రం లోని స్థానిక తహశీల్దార్ కార్యాలయం ముందు నిరసన ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.అనంతరం రైతుల సమస్యలు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేయడం జరిగింది.కావున రూ.1 లక్షలోపు రైతు రుణాలకు తక్షణమే మాఫీ చేయాలి అని వినతి పత్రం లో కలెక్టర్ కోరడం జరిగింది మరియు ధరణి పోర్టల్ ద్వారా లక్షలాది మంది ప్రజలు ఏదురుకుంటున్న అనేక సమస్యలను వెంటెనే పరిష్కరించాలి అని డిమాండ్ చేస్తున్నా భారతీయ జనతా పార్టీ మహబూబాబాద్ జిల్లా నాయకులు,కార్యకర్తలు ధర్నా చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పలుకొన్న రాష్ట్ర గిరిజన అధ్యక్షుడు జాతోతు హుస్సేన్ నాయక్ ,జిల్లా అధ్యక్షుడు వది రాజు రాంచందర్ రావు,డోర్నకల్ నియోజకవర్గ బీజేపీ ఇంచార్జి గుగులోత్ లక్ష్మణ్ నాయక్,మరిపెడ పట్టణ అధ్యక్షుడు భూక్యా లింగం నాయక్,మరిపెడ రూరల్ మండలం అధ్యక్షుడు బింగి రమేష్ యాదవ్,డోర్నకల్ అధ్యక్షుడు నగేష్,కురవి అధ్యక్షుడు నాగరాజు, నరసుమలపేట అధ్యక్షుడు వెంకట్ రెడ్డి,డోర్నకల్ నియోజకవర్గం సోషల్ మీడియా కన్వీనర్ భూక్యా అనిల్ నాయక్ నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# చిట్టాపూర్ లో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభం



నిజామాబాద్ జిల్లా బాల్కొండ మండలంలోని చిట్టాపూర్ గ్రామంలో మంగళవారం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బద్దం ప్రవీణ్ రెడ్డి ప్రారంభిం చారు. ఈసందర్భంగా ఎంపీపీ లావణ్య-లింగాగౌడ్, జెడ్పీటీసీ దాసరి లావణ్య-వెంకటేష్ నాయకులతో కలిసి వారు మాట్లాడారు. చిట్టాపూర్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభించడం సంతోషకరమని అన్నారు. గ్రామంలో పార్టీ సమావేశాలు, కార్యక్రమాలకు సులువుగా ఉంటుందని అన్నారు. బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి మండలంలోని గ్రామాలలో చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ఇంటి ఇంటికి గడపగడపుకు కార్యకర్తలు తీసుకువెళ్లాలని వారు కోరారు. ప్రశాంత్ రెడ్డి చేస్తున్నా కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని,రానున్న ఎన్నికల్లో వరుసగా మూడవ సారి భారీ మెజారిటతో ప్రశాంత్ రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించాలని. అందుకు ప్రతీ ఒక్క కార్యకర్త కష్టపడి పని చేయాలని వారు కోరారు.

ఈకార్యక్రమంలో వైస్ ఎంపిపి శ్రీకాంత్ యాదవ్,నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు తౌటు గంగాధర్,గ్రామ శాఖ అధ్యక్షులు న్యావనంది సాయన్న,రైతుబంధు మండల కో-ఆర్డినేటర్ నాగులపల్లీ రాజేశ్వర్,సర్పంచ్ చాట్లపల్లి వనజ-గోవర్ధన్ గౌడ్,ఎంపీటీసీ సభ్యులు ససుగుల కవిత-శ్యామ్ సుందర్,మండల కో-ఆప్షన్ సభ్యులు సయ్యద్ ఫయాజ్ అలీ, ఉపసర్పంచ్ న్యావనంధి రాజేందర్,మైనార్టీ విభాగం మండల అధ్యక్షుడు షేక్ వాహబ్,ఎంపిటిసి సభ్యులు కన్న పోశెట్టి,అనుగుల రాంరాజ్ గౌడ్,సొసైటీ డైరెక్టర్ చిన్నోల్ల దమ్మన్న,రైతు బందు గ్రామ కో ఆర్డినేటర్ శ్రీనివాస్ గౌడ్,మాజీ ఎంపీటీసీ సభ్యులు మహమ్మద్ ఇష్తకరొద్దిన్,వార్డు సభ్యులు న్యావానంది నరేష్,నాయకులు దుధాటి సూర్య ప్రకాష్, రాజేందర్,సుదీర్ రాజేశ్వర్, తెడ్డు చక్రి,గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నూతన విద్యుత్ ఆర్టిజన్ జాయింట్ యాక్షన్ కమిటీ ఏర్పాటు

**భద్రాద్రి కొత్తగూడెం జే ఏ సి చైర్మన్ గా జరుపల రాజేందర్ ఎన్నుకున్నారు**

**టేకులపల్లి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన విద్యుత్ ఆర్టికల్ ఐక్య కార్యచరణ సమితి తెలంగాణ రాష్ట్రం పిలుపుమేరకు అన్ని సంఘాలతో కలిపి నూతన జాయింట్ యాక్షన్ కమిటీ ఏర్పాటు చేసుకోవడం జరిగింది ఖమ్మం జేఏసీ చైర్మన్ నాగరాజు కమిటీని ఏర్పాటు చేశారు విద్యుత్ ఆర్టిజన్ నూతన కమిటీ చైర్మన్ జరుపల రాజేందర్ వైస్ చైర్మన్ ఎం వసంతరావు కన్వీనర్ బానోతు రవి కోకన్వీనర్ బి మోతీరామ్ ట్రెజర్ డి శరత్ బాబు ఎలక్టివ్ మెంబర్స్ బి నరేష్ బి శ్రీనివాస్ నాగభూషణం ఎండి రసూల్ బి శరవన్ బి మధు జె రవి మెంబర్లు పాల్గొన్నారు.

**జేఏసీ ఏర్పాటు వారి ముఖ్య డిమాండ్లు**

- రెగ్యులర్ ఎంప్లాయిస్ కొన్న బేసిక్ పే నీ ఆర్టిజన్ లకు కూడా అమలు చేయాలి
- పర్సనల్ పే నీ బేసిక్ లో కలపాలి



- ఆర్టిజన్ లందరికీ ప్రమోషన్లు కల్పించాలి
- రిటైర్డ్ ఆర్టిజన్ లు గ్రాడైట్ ఇవ్వాలి

భద్రాద్రి కొత్తగూడెం జేఏసీ చైర్మన్ రాజేంద్ర మాట్లాడుతూ నన్ను జేఏసీ చైర్మన్ ఎన్నుకున్నందుకు కమిటీ మెంబర్స్ అందరికీ కృతజ్ఞతలు మరియు ధన్యవాదాలు వారికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటాను నా బాధ్యతను శ్రద్ధతో నిర్వహిస్తాను నాకు బాధ్యత ఇచ్చిన ఖమ్మం జేఏసీ చైర్మన్ నాగరాజు కృతజ్ఞతలు తెలిపారు

# స్నేహితుని కుటుంబానికి చేయూత...

వారంతా చిన్ననాటి స్నేహితులు.. కలిసిమెలిసి ఆటలాడుకుంటూ చదువుకున్నారు. పెరిగి పెద్దయి ఎవరికి వారు జీవితాలలో స్థిరపడ్డారు. ఇంతలో తమతో చదివిన చిన్ననాటి మిత్రుడు హఠాత్తు మరణం చెందాడు.చిన్న నాటి మిత్రుడు మృతి చెందాడన్న విషయం తెలిసి చలించిపోయారు.ఎలాగైనా స్నేహితుని కుటుంబానికి అండగా నిలవాలని సంకల్పించుకుని బృందంగా ఏర్పడి చేయి చేయి కలిపి సాయాన్ని చేయాలని నిర్ణయించారు.వివరాల్లోకి వెళ్తే... జనగాం జిల్లా బచ్చన్నపేట మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన బోడిక శ్రీనివాస్ గత కొద్ది రోజుల క్రితం హఠాత్తు మరణం చెందాడు.మృతుడి పదో తరగతి 1990-91 చెందిన బాల్యమిత్రులంతా కలిసి మృతుని ఆర్థిక పరిస్థితి తెలుసుకోని,ఆ కుటుంబానికి సాయం చేయాలనే సంకల్పంతో రూ.23,500 సేకరించి,తమ వంతు సహాయం చేసి స్నేహితుని పై తమకున్న ప్రేమను చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో నీల పవన్ ప్రసాద్, ఆముదాల భూపాల్ రెడ్డి,సందెల శ్రీధర్,పెద్దచిట్టి రవీందర్ రెడ్డి, బొమ్మ నరసింహులు, కామెడీ లింగారెడ్డి, మొదలగు వారు కలసి ఆర్థిక సహాయం చేశారు..

## ప్రకృతిని కాపాడుకుంటేనే ప్రాణవాయువు

- పరసం రాష్ట్ర అధ్యక్షుడు జె. వెంకన్న



ప్రకృతికి, మానవునికి అవినాభావ సంబంధం ఉందని, ప్రకృతిని కాపాడుకుంటేనే ప్రాణవాయువు అందుతుందని పట్టభద్ర రచయితల సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు జిలుకర వెంకన్న అన్నారు.

మంగళవారం మండలంలోని పత్తేపురం గ్రామ శివారు లోని విశ్వదారిణి ఉద్యాన కళాశాలలో ' ప్రకృతిలో ఉద్యానవనం' ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమం చేపట్టారు.

కళాశాల డీన్ భీమయ్య అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో వెంకన్న మాట్లాడారు.

వ్యవసాయం.. మానవ జీవనానికి ఆరోప్రాణమని, గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు చుక్కాని అని తెలిపారు. లక్షలు ఆర్జించే కొలువులను కాదని కొందరు సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు పొలం బాట పడుతుంటే, మరికొందరు ఉన్నతోద్యోగులు పదవీ విరమణ పొందిన తర్వాత వ్యవసాయంపై మక్కువ చూపుతున్నారన్నారు. వ్యవసాయం అంటేనే ఒకప్పుడు నిర్లక్ష్యపు చూపు చూసిన యువత నేడు పంటల కోర్సులపై మక్కువ పెంచుకుంటోందన్నారు. భవిష్యత్తు తరాలకు ఇవ్వాల్సింది ఆస్తులు కాదని, వారికి మంచి ఆరోగ్యం ఇవ్వాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. అది ప్రకృతి ద్వారానే సాధ్యమని తెలిపారు. ఉద్యాన కోర్సులకు ఉజ్వల భవిష్యత్తు ఉందని, కోర్సులపై ఆసక్తి పెంపొందించుకోవాలని కోరారు. వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేసే దిశగా తెలంగాణ ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, ఇందులో భాగంగా పూర్తిగా విస్మరణకు గురైన ఉద్యాన పంటల సాగుకు ఊతమిచ్చేలా ఉద్యాన విద్యను ప్రభుత్వం అందిస్తుందన్నారు. తక్కువ నీటితో ఎక్కువ లాభాలు గడించే ఉద్యాన పంటల సాగు దిశగా రైతులను ప్రోత్సహించేందుకు అవసరమైన కార్యాచరణను సిద్ధం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ మహర్షి, అధ్యాపకులు వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by Sri N.C. Shekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :N.C.Shekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com